


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 24 సెప్టెంబర్ 2025

పేజీలు - 08




## యుసిఐఎల్ సమస్యలను పరిష్కరించండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

యుసిఐఎల్ లో సమస్యలను పరిష్కరించి, పర్యావరణ సహితంగా ప్రాజెక్టును నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) సమస్యలపై ప్రాజెక్టు అధికారులు, పులివెందుల డివిజన్ రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ యుసీఐఎల్ ప్రాజెక్టులో ఎలాంటి భూ, ఇతర సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని పులివెందుల ఆర్డీవోను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని పునరావాసం కోరుతున్న కే కే కొట్టాల గ్రామాల ప్రజలు రైతులతో మాట్లాడి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలన్నారు.

.. వార్త 2వ పేజీలో

## అక్టోబర్ 2 నాటికి స్మార్ట్ కిచెన్లను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

2లో..

### సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే...

## తాటతీస్తాం

### జిల్లాలో 164 కేసులు నమోదు

### జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాధ్




కడప క్రైమ్, మేజర్ న్యూస్ : కడప జిల్లాలో మహిళలపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసభ్యకర వ్యాఖ్యలు, పోస్టులు పెడితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపుతామని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాధ్ హెచ్చరించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలు, పలువురు అధికారులు, న్యాయ వ్యవస్థపై సోషల్ మీడియా లో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై ఇప్పటికే 164 కేసులు నమోదు చేయడంతో పాటు 70 మందికి పైగా అరెస్టు చేసి వారిని జైలుకు పంపామని ఆయన తెలిపారు, జిల్లాలో అనేక ప్రాంతాలలో సోషల్ మీడియా వేదికగా

.. వార్త 2వ పేజీలో

### ప్రొద్దుటూరులో వైభవంగా...

## దసరా వేడుకలు



### ప్రొద్దుటూరు దసరా రెండవ రోజు భవానీ దేవి అలంకారం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:

దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా మంగళవారం రెండవ రోజు మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల నందు, పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో, స్థానిక శాస్త్రి నగర్ లోని రుణవిమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో, రామేశ్వరం లోని ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో రెండవ రోజు ఉదయం అభిషేకాలు, సాయంత్రం కుంకుమార్చన, ప్రసాద వితరణ నిర్వహించడంతో పాటు సాయంత్రం భవానీదేవి అలంకారం నిర్వహించారు.



## కడప లొల్లిపై..

## అధినేత ఆరా

### నేతల తీరుపై అధినేత బాబు, మంత్రి నారాలోకేష్ అసంతృప్తి

- పూర్తి సమాచారం ఇవ్వాలని జిల్లా ఇంఛార్జి మంత్రి సవితను ఆదేశించిన అధిష్టానం
- బహిరంగ విమర్శలతో రోడ్డెక్కడంపై ఆగ్రహం
- అసెంబ్లీ సమావేశాల తరువాత కడప నేతలతో భేటీ
- నేడో..రేపో అసమ్మతి నేతలు కడపలో సమావేశం?
- ఎమ్మెల్యేపై సీఎంకు ఫిర్యాదు చేయాలని నిర్ణయం

కడప - మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ కడప నియోజక వర్గంలో చోటుచేసుకున్న విభేదాలపై అధిష్టానం దృష్టి సారించింది. సీనియర్ నేతలుగా చెప్పుకుంటున్న కొంత మంది తెలుగు తమ్ముళ్ళు ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి(వాసు)లపై అసమ్మతి గళం విప్పారు. బహిరంగ విమర్శలతో రోడ్డెక్కారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న అధిష్టానం కడప లొల్లిపై నివేదిక ఇవ్వాలని జిల్లా ఇంఛార్జి మంత్రి ఎస్.సవితను ఆదేశించినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌లు ఈ విషయంపై ఆరా తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సీఎం బాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు అసమ్మతి నేతలు త్వరలో కడపలో ప్రత్యేకంగా సమావేశమై అసెంబ్లీ సమావేశాలు ముగియగానే అధినేతను కలిసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇతర నియోజక వర్గాల కీలక నేతలు ఈ సమావేశానికి మద్దతునిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

2లో



ఎమ్మెల్యేను, శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్థాయి కృష్ణారెడ్డికి లేదు : కార్పొరేటర్లు

## రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించమంటే అహంకారంగా మాట్లాడతారా

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



6లో

## విద్యుత్ సరఫరాలో నష్టాలను తగ్గించాలి

వార్త 6పేజీలో

# కడప లొల్లిపై అధినేత ఆరా?

(మొదటి పేజీ తరువాయి)

కడప నియోజక వర్గం తెలుగుదేశం నేతల్లో అంతర్గతంగా గూడుకట్టుకున్న అసంతృప్తి తారా స్థాయికి చేరింది. పార్టీ సీనియర్ నేతలను ఎమ్మెల్యే మాధవీరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు)లు పక్కనపెడుతున్నారని, వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యతనిస్తున్నారని కొంత మంది టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గత కొంత కాలంగా తెరవెనుక రాజుకుంటూ వచ్చిన ఈ అసమ్మతి బట్టబయలైంది. ఎమ్మెల్యే, ఆమె భర్త వాసుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ రోడ్డెక్కారు. నగర వీధుల్లో వాహన ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నేతలే ఎమ్మెల్యేను వ్యతిరేకిస్తున్నారనే విషయం సాధారణ ప్రజలకు కూడా అర్థమైపోయింది. ఇది పార్టీకి తీరని నష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో అధిష్టానం కడప లొల్లిపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని జిల్లా ఇంఛార్జి మంత్రి ఎస్.సవితను ఆదేశించినట్లు సమాచారం. మంత్రి వెంటనే కొంత మంది జిల్లా నేతలకు స్వయంగా ఫోన్ చేసి విషయం తెలుసుకుంది. ప్రాథమిక సమాచారాన్ని అధిష్టానానికి చేరవేసింది. అదేవిధంగా అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు కూడా జిల్లా నేతలు వివరించినట్లు తెలిసింది. ఇంటెలిజెన్స్ విభాగంతో పాటు పార్టీ వేగులు ఇప్పటికే పూర్తి సమాచారాన్ని అధిష్టానానికి చేరవేశారు. ఇలా బహిరంగ విమర్శలకు దిగి ఎమ్మెల్యేను దిక్కరించేందుకు అసలు కారణాలు ఏమిటి?, దీని వెనుక ఉన్నదెవరు? వంటి వాటిపై పార్టీ నేతలు సమగ్ర సమాచారాన్ని వివరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న అధిష్టానం త్వరలో కడప నియోజక వర్గ నేతలతో సమావేశం అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**త్వరలో కడపలో అసమ్మతి నేతల సమావేశం?..**

ఎమ్మెల్యేపై కొంత మందితో అసమ్మతి గళం వినిపించి ఆ తరువాత ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో తెలుసుకునేందుకే తెరవెనుక కడప నియోజక వర్గానికి చెందిన కొంతమంది ముఖ్యనేతలు వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పాతకడపకు చెందిన కృష్ణారెడ్డి ముందుండి ఈ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు. కడప టీడీపీలో ఎమ్మెల్యేకు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా ఏదో జరుగుతోందనే అభిప్రాయాన్ని పార్టీ సాధారణ కార్యకర్తల్లో కల్పించగలిగారు. దీంతో తెరవెనుక ఉన్న నేతలు కూడా నేడో..రేపో రోడ్డెక్కనున్నారు. అసమ్మతి నేతలంతా కలసి కడపలో భారీ సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆ తరువాతే అధినేత బాబును, మంత్రి నారా లోకేష్‌ను కలవాలని నిర్ణయించారు. ఆ లోపు ఎమ్మెల్యేకు, ఆమె భర్తకు వ్యతిరేకంగా మరిన్ని ఆధారాలు సేకరించేందుకు యత్నిస్తున్నట్లు కొంత మంది పార్టీ నేతలు చెబుతున్నారు.

**ఎమ్మెల్యేను, శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్థాయి కృష్ణారెడ్డికి లేదు..**

ఎమ్మెల్యే మాధవీరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్థాయి అర్హత పాతకడప మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డికి లేదని తెలుగుదేశం కార్పొరేటర్లు తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, సూర్యనారాయణ, జఫ్రుల్లా, నాయకులు సుదర్శన్‌రెడ్డి, అండ్లూరి బాలకృష్ణారెడ్డి, చల్లా రాజశేఖర్, రాజశేఖర్‌లు మీడియాతో సమావేశమై ఎమ్మెల్యే, శ్రీనివాస్ రెడ్డిల దగ్గర అత్యంత లబ్ది పొందిన ఆయన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి మాట్లాడితే బాగుంటుందన్నారు. కృష్ణారెడ్డి అవినీతి అక్రమాలను చూసే పార్టీలో దూరం పెట్టారన్నారు. త్వరలో కృష్ణారెడ్డి ముక్కు నేలకు రాసే రోజులు. దగ్గరపడ్డాయని వివరించారు. తాము సీఎం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరామన్నారు. ఎటువంటి కాంట్రాక్టు పనులు, పదవులు ఆశించి చేరలేదన్నారు. కృష్ణారెడ్డి అంత అవినీతిపరుడు మరొకరు లేరని, సొంత బావ ఆస్తి ని కూడా ఆన్లైన్లో చేసుకుని కబ్జా చేశారన్నారు. ప్రకాష్ నగర్ లో 25 సెంట్లు, దేవుని కడుపులో 15 సెంట్లు, చౌక దుకాణపు డీలర్ల దగ్గర దందా చేసి లక్షలు గడించారన్నారు. పుట్లంపల్లి, దేవుని కడప చెరువులలో అక్రమంగా మట్టి తరలించి దందా సాగించారన్నారు. పోలీస్ స్టేషన్లలో పంచాయితీలు చేసి తెలుగుదేశం కార్యకర్తల నుంచి కూడా డబ్బులు తీసుకున్నార న్నారు. 2014 నుంచి 18 వరకు చేసిన నీరు మీరు చెట్టు పథకంలో ఇప్పుడు కూడా బిల్లులు చేసుకుంటున్నారని ఆరోపించారు.

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే తాటతీస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు, బాలికల పట్ల అసభ్యకరమైన రీతిలో పోస్టులు పెడుతూ వారిని మానసికంగా ఒత్తిడికి లోను చేయడమే కాకుండా , కులాలు, వర్గాలు, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్న వారి పై గట్టి నిఘ ఉంచి వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సోషల్ మీడియా పోస్టులపై గట్టి నిఘా ఉంచామని, వాటిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియా లో పోస్టులు పెట్టేటపుడు అలోచించి పోస్ట్ చేయాలని ఆయన సూచించారు. యువత సోషల్ మీడియాని మంచి కోసమే వినియోగించాలని ఎస్పీ కోరారు . సోషల్ మీడియాలో ఎవరైనా అసభ్యకరమైన రీతిలో, వ్యక్తిగత దూషణలతో లేదా కామెంట్ బాక్స్ లో అనుచితమైన వ్యాఖ్యలు చేయడం లేదా పోస్టులు పెట్టినట్లు గుర్తిస్తే వెంటనే జిల్లా పోలీస్ శాఖ సోషల్ మీడియా ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన kadapapolicesocialmedia@gmail.comలేదా వాట్సాప్ నెంబర్ 9121100686కు ఫిర్యాదు చేయాలని జిల్లా ప్రజలకు ఎస్పీ తెలిపారు,

## యుసిఐఎల్ సమస్యలను పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ప్రాజెక్టు కోసం మంజూరైన భూములను త్వరతిగతిన వారికి అప్పుజెప్పాలన్నారు.ప్రాజెక్టు నిర్వహణ, భద్రతాపరమైన అంశాల్లో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు.యురేనియం గనుల వల్ల పరిసర గ్రామాలు ప్రభావితం కాకుండా చూడాలన్నారు. యురేనియం ప్రాజెక్టు (టైలింగ్) వ్యర్థపదార్థాల నిల్వలు, స్టోరేజ్ సామర్థ్యం వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, యుసీఐఎల్ సూపర్డెంట్ నవీన్ రెడ్డి, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య, ఆర్ అండ్‌బి డిఈ మాధవి, రెవెన్యూ అధికారులు, పర్యావరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలసిన వైసీపీ నేతలు



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : కడప జిల్లా నూతన ఎస్పీగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన షెల్కే నచికేత్ విశ్వనాథ్ ను జిల్లా వైసీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు ఎస్పీని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు తమ పార్టీ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి తోపాటు మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష, నగర మేయర్ సురేష్ బాబు, వైసీపీ కడప నగర ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు పులిసునీల్ కుమార్, షఫీ తదితర నేతలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఆప్ నేతలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ని ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కలిశారు. మంగళవారం కడప నగరంలోని ఎస్పీ చాంభర్ లో ఆయనను కలిసి శాలువ, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాంతి భద్రతలు, ప్రజా రక్షణ తదితర అంశాలపై ప్రత్యేక చొరవ చూపాలని ఎస్పీని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు సాజీద్ హుస్సేన్, డా.శ్రీనివాసులు, రహంతుల్లా, దాదాపీర్ పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 నాటికి స్మార్ట్ కిచెన్లను సిద్ధం చేయాలి




కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్లను.. మండలాల్లో కూడా అక్టోబర్ 2వ తేదీ నాటికి నిర్మాణాలను పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్ తో ఉండాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే.. కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేసి, అన్ని పరికరాలను ఏర్పాటు చేసి ట్రయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొత్తం అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసి.. కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, స్మార్ట్ కిచెన్స్ పర్యవేక్షకులు జోయల్ విజయ్ కుమార్, ఏపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తిఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్-ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు : అర్బన్ సీఐ లింగప్ప



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణము నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని అర్బన్ సీఐ లింగప్ప హెచ్చరించారు. స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం బద్వేల్ పట్టణంలోని బస్సు ట్రావెల్స్ యజమానులకు మరియు లాడ్జిల యజమానులకు సమావేశపరిచారు. ఈ సందర్భంగా సిఐ లింగప్ప మాట్లాడుతూ బద్వేల్ పట్టణము నుంచి బెంగళూరు హైదరాబాద్ దూరప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు బస్సులు రాత్రి వేళలో తమ బస్సులలో ప్రయాణానికి బుక్ చేసుకున్న ప్రయాణికుల కొరకు ఇష్టానుసారు రీతిలో నాలుగు రోడ్ల కోడలి నందు ఎక్కడపడితే అక్కడ బస్సులు నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలుగుతుందని వారిని హెచ్చరించారు. ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఒకేసారి బయలుదేరడంతో ప్రధాన రహదారి అయినటువంటి మైదుకూరు రోడ్డు నందు వాహనాలు నిలబడడం వల్ల అటు ప్రయాణికులు అటు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు గురి చేస్తున్న విషయం పలువురు సిఐ దృష్టికి తెలపగా వెంటనే స్పందించిన అర్బన్ సీఐ లింగప్ప వాళ్ళను సమావేశపరిచి నేటి నుంచి ప్రైవేటు బస్సులు యజమానులు నాలుగు రోడ్ల సమీపంలో ప్రైవేటు బస్సులునిలబెట్టకూడదని వారికితగు సూచనలు జారీ చేయడమైనది. బస్సులను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ప్రత్యేకించి నాలుగు రోడ్ల సెంటర్లో నిలబెట్టకుండ రోడ్డు కు ఒక ప్రక్క నిలుపుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని వారిని కోరారు. అలాకాకుండా ట్రాఫిక్ అంతరాయం కలిగించే ప్రైవేటు బస్సులకు భారీ జరి మానాలు విధించబడునని తెలిపినారు. అదేవిధంగా పట్టణంలో నిర్వహిస్తున్న లాడ్జి యజమానులు అక్క డ విధులు నిర్వహిస్తున్న మేనేజర్లులాడ్జిలలో బస చేసేందుకు వచ్చిపోయే వ్యక్తుల యొక్క వివరాలను క్లుప్తంగా పొందుపరచాల ని అదేవిధంగా సాధ్యమైనంత వరకు వారి ఆధార్ కార్డు నెంబర్లను నమోదు చేసు కోవాలన్నారు. అటు లేనియెడల పోలీస్ అధికారులులాడ్జిలు తనిఖీలో భాగంగా వచ్చినప్పుడు లాడ్జి కి వచ్చే వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్నిరికార్డులను పోలీస్ సిబ్బంది తనిఖీ చేస్తానన్నారు. తనిఖీలలో లాడ్జి కి వచ్చే వారి సమాచారాలు లేనియెడల లాడ్జి యజమానులు పోలీస్ వారు తీసుకుని చర్యలకు బాధ్యుల గుదురని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ప్రైవేట్ బస్ యజ మానులు, లాడ్జి యజమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా దేవాలయాల పరిసర ప్రాంతాల్లో రెండు పూట్ల శుభ్రపరచాలి

### ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దసరా సందర్భంగా దేవాలయాల పరిసర ప్రాంతాల్లో, మున్సిపల్ వార్డులను రెండు పూట్ల శుభ్రపరచాలని కోరుతూ మంగళవారం ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ కు 13వ వార్డు కౌన్సిలర్ ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దేవీ నవరాత్రుల దసరా ఉత్సవాలు పురస్కరించుకొని పలు ప్రాంతాల నుండి ప్రొద్దుటూరుకు భక్తులు చేరుకుంటారని, అలాగే భక్తులు పలు ఆలయాలను దర్శించుకుంటారని, దేవీ నవరాత్రుల ఉత్సవాలకు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన ప్రొద్దుటూరు పట్టణము నందు భక్తులకు అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు నందు, అలాగే ఆలయాలు ఉన్న ప్రాంతాలలో ప్రతి రోజు రెండు పూటలా రోడ్లు, కాలువలు శుభ్రపరిచి ప్రజలకు అసౌకర్యం కలగకుండా మరియు అకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

# వాసవి క్లబ్ సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

### ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు అనాధలకు దుప్పట్లు పంపిణీ –సేవ కార్యక్రమాలు చేయడమే ఆ సంస్థ లక్ష్యం
### ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కేవీ సుబ్బారావు






**బద్వేల్, మేజర్‌న్యూస్:** వాసవి క్లబ్ సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలిని అనాధలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు చేయడమే ఆ సంస్థ లక్ష్యమని ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కేవీ సుబ్బారావు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, ఆధ్వర్యంలో మంగళవారం పలువురు దాతల సహకారంతో ఆర్టీసీ ప్రాంగణంలో ఉన్నటువంటి పలువురు అనాధ వృద్ధులకు యాచుకులకు సుమారు 50 మందికి పైగా దుప్పట్లు వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బాలాజీ గ్రూప్ యం.డి,మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావు, మాట్లాడుతూ రానున్నది చలికాలం కావడంతో అనాధలైన వృద్ధులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని సదుద్దేశంతో వాసవి ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు పట్టణంలోని యాజకవృత్తి నిర్వహిస్తున్న వృద్ధులను గుర్తించి వారికి దుప్పట్లు అందజేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. అదేవిధంగా వాసవి క్లబ్ బద్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసినప్పటి నుంచి పలు వర్గాలకు అనాధలకు పేదలకు సేవా కార్యక్రమాల ద్వారా వారికి సాధ్యమైనంత వరకు సహాయం చేస్తూ ఉండడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు అందించిన దుప్పట్లను ప్రముఖ వస్త్రవ్యాపారిముచ్చర్ల సుధాకర్ రావు సతీమణి సుజాత ప్రవీణ్ కుమార్, పలువురు వృద్ధులకు అందజేశారు.వైభవ్ ప్రసాద్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ తల్లం సుధాకర్, ముచ్చర్ల సుధాకర్ రావు సతీమణి సుజాత ప్రవీణ్ కుమార్, చాటకొండు వెంకటసుబ్బయ్య, మేధాహలు భార్గవ్, వెంకటేశ్వరరావు తో పాటు పలువురి చేతుల మీద దుప్పట్లు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించమని వారు తెలిపారు.

# అన్యాయంగా శిక్షను అనుభవిస్తున్న వైఎస్ఆర్సిపి నేత నగరి శ్రీకాంత్

### పరామర్శించిన మండల వైసీపీ నాయకులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా మాట్లాడినందుకు వైసీపీ నేత శ్రీకాంత్ పైన అన్యాయంగా కేసు పెట్టి జైలు పంపించారని మండల వైసీపీ నేతలు పేర్కొన్నారు. మంగళవారం కమలాపురం జైలులో వైఎస్ఆర్సిపి నేత నగరి శ్రీకాంత్‌ను కలిసి, ధైర్యంగా ఉండాలని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని, కూటమి ప్రభుత్వం, ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన, అంతిమ తీర్పు, రాబోయే రోజుల్లో ప్రజలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి పట్టం కడతారని వారు తెలిపారు.రాబోయే రోజుల్లో అన్ని మనవేనని. కమలాపురం జైలులో ఉన్నటువంటి నగరి శ్రీకాంత్‌ను, కలిసి భరోసానిచ్చిన వైఎస్ఆర్సిపి నేతలు రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి, దువ్వూరు మండల కన్వీనర్, ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వైకాపా యూత్ కన్వీనర్ యేమిరెడ్డి చంద్రఓబుల్ రెడ్డి, దువ్వూరు మండల మాజీ యూత్ అధ్యక్షులు,ముడుమాల శివ శంకర్ రెడ్డి, జిల్లా వైకాపా మాజీ అధికార ప్రతినిధి, మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ , సన్నపల్లి దస్తగిరి తదితరులు శ్రీకాంత్‌ను పరామర్శించారు.

# మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో సోమవారం ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతుండగా రెండవ రోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి అమ్మవారు మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన విశేష పూజలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధానార్చకులు నవీన్ కుమార్ శర్మ మరియు ఓలమయ్య శర్మాల పర్యవేక్షణలో ఉభయదారులచే విశేష పూజలు అనంతరం సాయంకాల సమయాన మీనాక్షి దేవి అలంకారంలో దేదీప్యమానంగా కన్నుల పండుగ అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా భక్తులు వాసవి మాత నామస్మరణతో పులకరించి తన్మయత్నం పొందారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ

### తహసిల్దార్ శోభన్ బాబు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ శోభన్ బాబు పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీ విషయం పైన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల మండల పరిధిలో 20,200 కొత్త రేషన్ కార్డులు వచ్చాయన్నారు. ఈ రేషన్ కార్డులను కార్డుదారులకు ఆయా సచివాలయ పరిధిలో అందుబాటులో ఉంచామని అన్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లే కార్డుదారులకు రేషన్ కార్డులను అందించి వారి వేలిముద్రలను నమోదు చేసుకుంటారని తెలియజేశారు. ఇప్పటికే ఆయా సచివాలయ పరిధిలో సచివాలయ ఉద్యోగులు కార్డుదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్నారని ఆయన తెలియజేశారు.

# నేడులోక కళ్యాణ మేళా పియం స్వానిధి 2. 0 ప్రారంభం

### చిరు వ్యాపారులకు ఈ పథకం ఒక వరం లాంటిది
### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద గల గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఈనెల 24వ తేదీ బుధవారం లోక కళ్యాణ మేళ పి.ఎం.స్వానిధి 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మునిసి పల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి పీ.ఎం స్వానిది కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నామని వీధి విక్రయదారులు ,చిన్న వ్యాపారస్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో మొదటిసారి పదివేల రూపాయలు, రెండవసారి 20వేల రూపాయలు, మూడవసారి 50వేల రూపాయలు లోన్ సౌకర్యాన్ని కల్పించే వారన్నారుప్రస్తుతం దీనిని పీఎం స్వానీది 2.0గా మార్చి మొదటిసారి లోన్ 15,000 రూపాయలు, రెండవసారి 25,000/- మూడవసారి 50వేలరూపాయలు వీధి విక్రయదారులకు, చిరు వ్యాపారులకు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అధిక వడ్డీల భారం నుంచి చిరు వ్యాపారులను కాపాడుకునేం దుకు కోసమే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. లోన్ కావలసినవారు ఆధార్ కార్డు బ్యాంకు, అకౌంట్, రేషన్ కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటోలు తీసుకొని వస్తే, లోక కళ్యాణ మేళాలో వారికి లోన్ సౌకర్యాన్ని కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.సదరు కార్యక్రమానికి బద్వేల్ మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప మరియు పట్టణంలోని బ్యాంక్ మేనేజర్లు సిబ్బంది పాల్గొంటారన్నారు. చిరు వ్యాపారుల కోసం పేటీఎం స్కానర్ సౌకర్యాన్ని కూడా అందజేస్తామన్నారు. 24వ తేదీ ఉదయం 9:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద గల గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద జరిగే లోక కళ్యాణ మేళా కు హాజరు కావలసినది గా కోరడమైనదని తెలిపారు.

# పంటలపై సబ్సిడీ పొందాలంటే పంట నమోదు తప్పనిసరి

### ఏవో బాలగంగాధర్ రెడ్డి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** పంటలపై సబ్సిడీ పొందాలంటే ఈనెల 30వ తేదిలోపు పంట నమోదు తప్పని సరిగా చేపించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం అన్నలూరు, సోమయాజులపల్లి గ్రామాలల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడిఏ యం. కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతులు వరస విధానంలో వరి పంట నాటుకుంటే గాలి వెలుతురూ బాగా తగిలి చీడపీడల ఉధృతి తగ్గుతుందని తెలియజేశారు. వరిలో కొనలను తుంచి నాటడం వలన కాండం తొలచూ పురుగు ఉధృతి తగ్గుతుందని సూచించారు. వరిలో ఎకరాకు 20 కేజీల జింకు వాడాలని సూచించారు. యూరియా తక్కువ మొత్తంలో వాడాలని అధికంగా వాడితే రసం పీల్చే పురుగులు ఉధృతి ఎక్కువుతుందని తెలియజేశారు. ప్రస్తుతం మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు మోతాదులో వాడాలని సూచించారు. ఇఫ్కో కంపెనీ వారు నానో యూరియాను అరలీటరు ఒక ఎకరా వరి పొలంలో పిచికారి చేసుకోవడానికి సరిపోతుందని తెలియజేశారు. రైతులు యూరియా చల్లే బదులు కనీసం ఒకసారి లిక్విడ్ వాడితే యూరియా కొరతను తగ్గించవచ్చన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు ,రసీదు తీసుకొని భద్రపరచుకోవాలన్నారు. రైతులు సాగు చేసిన వరి , పసుపు, అరటి, ఉల్లి, మినుము మొదలగు అన్ని పంటలు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే పథకాలు పొందాలంటే పంట నమోదు ప్రామాణికం అని కావున ప్రతి ఒక్కరు పంట నమోదు చేయించుకోవాలని అన్నారు.ఈనెల 30వ తేదీ లోపు పంట నమోదు చేసుకుంటేనే వ్యవసాయ శాఖ ద్వారా క్రాప్ ఇన్సూరెన్స్, పంట నష్ట పరిహారం, వ్యవసాయ పరికరాలు, ఎరువులు మొదలగునవి సబ్సిడీపై రైతులకు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హారిక, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన దువ్వూరులో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి రెండవ రోజు మంగళవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని చూడడానికి మండల కేంద్రమైన దువ్వూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన పుల్లారెడ్డిపేట, సంజీవరెడ్డి పల్లె, పెద్ద జొన్నవరం, రామ్ సాయి నగర్, గుడిపాడు,మనేరామ్ పల్లె, చింతకుంట, మూడిండ్ల పల్లె తదితర గ్రామాలలో నుంచి ప్రజలు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చినభక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అరవేటి సుబ్బారావు తెలిపారు.

# ఈశ్వరి దేవి మఠంలోగాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం

## ఆశ్రమ పీఠాధిపతులు సుబ్బరాయుడు స్వామి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో వెలిసియున్న శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమంనందు శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులు దర్శించుకున్నారు. శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సుబ్బరాయుడు స్వాముల వారి ఆధ్వర్యంలో ఉదయం నుండి గణపతి పూజ. పంచామృతాభిషేకము. కుంకుమార్చన. . నవగ్రహ శాంతి హెూమం తో పాటు గాయత్రీ దేవికి ఇష్టమైన హెూమ కార్యక్రమములు కైంకర్యములను నిర్వహిస్తున్నాము. అలాగే పుర ప్రజలు భక్త బృందము ఈ కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆహ్వానిస్తున్నాము. ఇక్కడ జరుగు అన్ని రకాల కార్యక్రమాలలో శ్రీ కమ్మర వెంకట రాజేష్ శ్రీ గోవిం దీన్నే చిన్న బ్రహ్మయ్య ఆచారి శ్రీ సివి నాగేశ్వరరావు. కమిటీ సభ్యులు. మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరుగుచున్నవి. . ఈరోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారములు ఉభయ దాతలుగా. కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ శ్రేష్టి . వీరి ధర్మపత్ని సుగుణ. దొంతం శెట్టి జయకుమార్ శ్రేష్టిగారు ధర్మపత్ని శిరీష అమ్మ వారికి సంబంధించిన ప్రత్యేక కైంకర్యములలో వేదాతలుగా పాల్గొని అమ్మవారి పూజారి కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న పూజా కైంకర్యములలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆహ్వానిస్తున్నాము . శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా శ్రీ ఈశ్వరి దేవి ఆశ్రమం నందు అమ్మవారిని దర్శించుకోని శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారి ఆశీర్వచనాలు పొంది తీర్థప్రసాదాలు పొందాలని ఆశ్రమ కమిటీ సభ్యులు తెలిపారు.



# వెంకన్నకు ఇత్తడి రతనాల కిరీటం వితరణ



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మూల విరాట్ విగ్రహానికి ఇత్తడి రతనాల కిరీటాన్ని సోమల చంద్రశేఖర్ రెడ్డి ఎరువులు అందరికీ శేఖర్ మరియు కుటుంబసభ్యులు వెంకట ప్రసాద్ రెడ్డి,శ్రీ నాథ రెడ్డి ఆలయ ప్రధాన నిర్వాహకుల చేతికి అందజేయడం జరిగింది. పై కార్యక్రమాలు ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉభయ దారులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని మంగళవారం వెంకన్న స్వామికి ఉదయాస్తమాన పంచామృతాభిషేకం సహస్రనా మార్చన తదితర పూజా కైంకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం ఇత్తడి వెతనాల కిరీటం వితరణ దాతలకు విశేష పూజలు నిర్వహించి స్వామివారు దీవెనలు అందించారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు మహేశ్వరరెడ్డి,జయరామిరెడ్డి,హుస్సేన్పీరా తదితరులు పాల్గొన్నారు

# పాత పద్ధతిలోని ఆర్టీసీ



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ రోజురోజుకు నూతన విధానాలతో ప్రపంచమంతా అభివృద్ధి రంగంలో దూసుకుపోతా ఉంటే! ఆర్టీసీ సంస్థ మాత్రం ఇంకా పాత పద్ధతినే అనుసరిస్తూ ఉన్నారని, ఆర్టీసీ యాజమాన్యం నూతన విధానాలను అమలు చేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు.మంగళవారం ఆర్ సి పి కార్యాలయంలోని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,30, 40 ఏళ్ల క్రితం బస్సులోని సీటు కోసం, వంటిపై నున్న టవళ్లు, బ్యాగులు కిటికీలోనుంచి వేసి ఆ సీటును సొంతం చేసుకునే వారిని, అభివృద్ధి చెందిన ప్రస్తుత రోజుల్లో ఆర్టీసీ బస్సు సీటు కోసం ఎగబడుతూ వాకిలి, కిటికీలు అన్న తేడా లేకుండా ఆవే పద్ధతి కొనసాగుతోంది తప్ప ఇందులో ఎటువంటి మార్పు లేదని ఆయన అన్నారు.విమాన, రైలు, సినిమా, బ్యాంకు తదితర మొదలైన టికెట్లను కౌంటర్ నందు చేసుకున్న విధంగా ఆర్టీసీ యాజమాన్యం కూడ అయ ఊర్లకు సంబంధించిన టికెట్లను, బస్టాండ్ కౌంటర్ లోనే పరిమితి ప్రకారం నెంబర్లతో కూడిన టికెట్లను ఇవ్వాలని, టికెట్ తీసుకున్న వారు క్రమ పద్ధతిలో వారి వారి సీట్లలో కూర్చుని ప్రయాణం చేసే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం చింతకుంట పంచాయతీలోని సి.బయనపల్లె అంగన్వాడి కేంద్రంలో 8 వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నెల రోజులపాటు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు మరియు పిల్లల తల్లిదండ్రులకు ఆహారం ఏ విధంగా తీసుకోవాలి, అలాగే పిల్లలు ఆహారపు అలవాట్లు ఏ విధంగా ఉండాలి,వారికి ఎలాంటి ఆహారం తినిపించాలి, మరియు ప్రతి నెల పిల్లల బరువులు, ఎత్తు ఎలా ఉండాలి,మరియు గర్భవతి ప్రసవించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలని, బిడ్డకు 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అదనంగా పండ్లు,కూరగాయలు, ఆకుకూరలు,గుడ్లు వంటి పోషకాలు వున్న ఆహారం అందేలా గర్భవతులకు ,బాలింతలకు, పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు,బాలింతలకు,పిల్లలకు ఎంతో పోషక విలువలు కలిగి వున్న ఆహారం అందిస్తున్నారు వాటిని అందరూ సరియైన సమయంలో ఖచ్చితంగా తినాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు,తల్లులు అంగన్వాడీ టీచర్లు సి. రాధ, ఎస్. సాహిదా బేగమ్, జి. లక్ష్మి దేవి, కె. విజయ పాల్గొన్నారు.

# ప్రైవేటు టీచర్లకు సెలవులు ఇవ్వకుండా వేధిస్తున్న యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మంగళవారం నాడు డివైఎఫ్ఐ అధ్వర్యంలో కడప లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యా శాఖ అధికారి శంషుద్దీన్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దసరా సెలవులు లో కుటుంబాలతో సంతోషంగా గడపడానికి కూడా వీలు లేకుండా జిల్లా లోని ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థల యాజ మాన్యాలు సంబంధిత ఉపాధ్యా యులను వేధిస్తున్నారు అన్నారు.టీచింగ్ స్కిల్ డెవలప్మెంట్,వర్క్ షాప్,స్కూల్ వర్క్ పేరుతో పాఠశాలలకు తప్పనిసరిగా రావాలని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు.నారాయణ,చైతన్య,జిఎంఆర్ వంటి విద్యా సంస్థలలో, జిల్లా వ్యాప్తంతంగా పాఠశాలలు యాజమాన్యాలు స్కూల్ కి రాకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారని అన్నారు.చాలీ చాలని జీతాలతో ప్రైవేటు ఉపాధ్యాయులు వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగం రాక నిరుద్యోగ యువత ఇలా టీచింగ్ మీద మక్కువతో కుటుంబాన్ని పోషించాలని ప్రైవేటు టీచర్లు గా ఉద్యోగం చేస్తున్నారని అన్నారు.పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర ప్రైవేటు ఉపాధ్యా యులదని ఎటువంటి వారిని బానిసలు కంటే ఘోరంగా సెలవులు ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు.ఉద్యోగ భద్రత లేదన్నారు.ఎవరికైనా చెబితే ఉద్యోగం నుండి తొలగిస్తామని చెబుతున్నారని ప్రైవేటు ఉపాధ్యాయులు వాపోతున్నారని అన్నారు.సంబంధిత మండల ఎం ఈ ఓ లు కూడ కొంతమంది ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకు తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను మానసిక వేదనకు గురి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలకు తక్షణమే అధికారులు ప్రైవేటు ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వని వాటి పై చర్యలు తీసుకోవాలని లేకుంటే సంబంధిత పాఠశాలల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్,ఉపాధ్యక్షులు పెద్దన్న పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీ పరీక్షలలో 'పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ '


నితిన్


ప్రియాంక


హర్షవర్ధన్


సాయి దీప్తి


షకీనా


షర్మిల

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ ఏడాది 2025 తమ కళాశాల విద్యార్థులు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్) నిర్వహించిన పీజీ (ఏఐఈఈఏ) పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించారని పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఐకార్ ప్రకటించిన ఫలితాల్లో కళాశాలకు చెందిన ప్రియాంక అనే విద్యార్థినికి దేశ వ్యాప్తంగా 3వ ర్యాంకు వచ్చిందని, ఈ ఫలితం కళాశాలకు, విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలిపారు. ఓబీసీ కేటగిరీలో సాయి దీప్తి అనే విద్యార్థినికి 22వ ర్యాంకు, షర్మిల అనే విద్యార్థినికి 42వ బ్యాంకు, ఎస్సీ కేటగిరీలో షకీనా అనే విద్యార్థినికి 43వ ర్యాంకు,హర్షవర్ధన్ అనే విద్యార్థికి 81వ ర్యాంకు, ఎస్టి కేటగిరీలో నితిన్ అనే విద్యార్థికి 24వ ర్యాంకు సాధించారని, తద్వారా పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు మరియు ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. రాబోయే సంవత్సరంలో ఇటువంటి పోటీ పరీక్షల్లో మరింత మంది విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన ఆరుగురు విద్యార్థులను, ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణమైన కళాశాల అధ్యాపకులను అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ ప్రత్యేకంగా అభినందించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరంలో కూడా గేట్ వంటి పోటీ పరీక్షలలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు.

గత సంవత్సరంలో తమ కళాశాలలో బీ.టెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు పూర్తయిన పది మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన జాతీయ విశ్వవిద్యాలయాలలో పీజీ కోర్సు అభ్యసిస్తున్నారు అని తెలిపి, ముగ్గురు విద్యార్థినులు లండన్, అమెరికాలో ఉన్న ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో పీజీ కోర్సు అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణం అంకితభావం గల అధ్యాపకులు తరగతుల బోధన, అత్యాధునిక ప్రయోగశాలలు కళాశాలలో ఉండడం వలన సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో, ఎం.టెక్ ఫుడ్ టెక్నాలజీ (ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్) కోర్సు కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ.టెక్ ఫుట్ టెక్నాలజీ కోర్సు అభ్యసించాలనుకుంటున్న ఎం.పీసీ విద్యార్థులు ఫార్మర్స్ కోటా లో దరఖాస్తు చేయాలనుకునేవారు దరఖాస్తులు ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని, అప్లికేషన్ లో సంబంధిత వివరాలు పూరించి 30 సెప్టెంబర్ తేదీ లోపల ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పంపాలని తెలిపారు. పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బీ.టెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు అడ్మిషన్ల వివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు.

# జిల్లా ఎస్పీని కలిసిన శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లాకు నూతనంగా ఎస్పీగ బాధ్యతలు తీసుకున్న షెల్కె నచికేత్ విశ్వనాథ్ను మంగళవారం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# పరిశుభ్రమైన పంచాయతీగా తీర్చిదిద్దుదాం

## డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీని పరిశుభ్రమైన పంచాయతీగా తీర్చిదిద్దుదామని డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు,మహిళ సంఘాలు సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ నాటికి చెన్నూరు గ్రామ పంచాయతీని పరిశుభ్రమైన ఆదర్శమైన గ్రామ పంచాయతీగా చేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.అన్ని మహిళ సంఘాలతో సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది కలిసి గ్రూపులు గా ఏర్పాటు చేసి వార్డుల ప్రకారం బాధ్యతలు కేటాయించి ఎక్కడ చెత్తను వేయకుండా చెత్త రహిత పంచాయతీ కోసం కృషి చేయాలన్నారు.అలాగే మురికినీరు రోడ్ల పై వదలకుండా అవగాహనా కల్పించాలన్నారు. పంచాయతీని పరిశుభ్రమైన గ్రామ పంచాయతీగా తయారు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.మహిళా సంఘాల,ప్రజల సహకారంతోనే పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన పంచాయతీ సాధ్యం అవుతుందన్నారు.అదే విధంగా ప్రతి ఇంటి నుంచి తడి,పొడి చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రాలకు ఇచ్చేలా ప్రజలకు కమిటీ సభ్యులు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, శివశంకర్,మెహరాజ్, సచివాలయ సిబ్బంది,మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# సగిలేరు నదిపై బ్రిడ్జి నిర్మించండి

## మంత్రికి కాకర్ల మార్కారెడ్డి వినతి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం, బ్రాహ్మణపల్లె కి వెళ్లే రహదారిలో సగిలేరు నది పై తక్షణమే బ్రిడ్జి మంజూరు చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సీ జనార్ధన్ రెడ్డిని కలసపాడు మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం నాయకులు కాకర్ల మార్కారెడ్డి మంగళవారం కోరారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డితో కలిసి మంత్రిని కలిసి చెన్నుపల్లె, బ్రాహ్మణ పల్లె, రాజుపాలెం పంచాయతీ ప్రజలు బ్రిడ్జి సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియ జేశారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి శిలాఫ లకం వేసి పనులు ప్రారంభించడం మరిచి పోయారన్నారు. కూటమి ప్రభు త్వం ఇప్పటికైనా తక్షణమే స్పందించి మూడు పంచాయతీల ప్రజలకు మెరు గైన రవాణా సౌకర్యం కోసం తక్షణమే బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు

# ఆర్ సీఎం ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ పోస్టులలో భర్తీలో జరిగిన అక్రమాలు

## పై ఆర్జెడి శామ్యూల్ ను ఘెరావ్ చేసిన విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మంగళవారం పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు నూతనంగా ఎన్నిక కాబడిన ఆర్.సి.యం ఎయిడెడ్ ఉపాధ్యాయల అక్రమ నియమాకాల జేఏసీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ వైఖరిని నిరసిస్తూ ఆర్జెడి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించి ఆర్జెడి శామ్యూల్ ను ఘెరావ్ చేశారు.ఈ సందర్భంగా ఆర్.సి.యం ఎయిడెడ్ ఉపాధ్యాయల అక్రమ నియమాకాల జేఏసీ చైర్మన్ ఆర్ఎన్ రాజా, వైస్ చైర్మన్ ఎం.అంకన్న మాట్లాడుతూ.. గత విద్యాసంవత్సరం ఎయిడెడ్ పోస్టు నియమాకాలు జరిగాయిని, విద్యార్థులు లేని పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయించుకొని విద్యాశాఖ అధికారులు ఇచ్చిన నియామకాల్లో ఒక్కచోట విధులు నిర్వహించాల్సి ఉండగా మరోచోట డయాసిస్ యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులు విధులు నిర్వహిస్తున్నారని అలాగే హిందూ మతం నుండి క్రైస్తవ మతంలోనికి మతమార్పిడి చేసి బోగస్ సర్టిఫికెట్లు సమర్పించి ఎయిడెడ్ ఉపాధ్యాయులుగా నియమించారన్నారు. అలాగే ప్రధానంగా ఆర్.సి.యంలో కొనసాగుతున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫాదర్ జాన్సన్ చెట్టూరు, డయాసిస్ కోశాధికారి ఫాస్టర్ సంబటూరు సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బాలరాజు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంబటూరు రవీంద్రబాబులు కలిసి గతంలో ప్రస్తుతం పని చేస్తున్న విద్యాశాఖ అధికారులు పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్, డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి, గత డీఈవోలు అనురాధ మీనాక్షిలు కోట్లాది రూపాయలుకు అక్రమాలకు పాల్పడ్డానున్నారు. దాదాపు ఎనిమిది కోట్లు ఆర్ సిఎం నీడెడ్ ఉపాధ్యాయుల నియమకాల విషయంలో ఆర్జెడి శ్యామల్ స్వయంగా దాదాపు కోట్లాది రూపాయల డబ్బులు తీసుకున్నారని ఆరోపణ ఉందన్నారు.స్వయంగా ఆర్.సి.యం యాజమాన్యమే ధ్రువకరించిందన్నారు. కావున ఆర్.సి.యం ఎయిడెడ్ పోస్టుల అక్రమాల విషయం పై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులైన క్రిమినల్ కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

## -రెండో రోజుకు చేరిన రిలే దీక్షలు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను భూములు కోల్పోయిన వారిని పర్మినెంట్ చేయాలని తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం , ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అన్నారు. మంగళవారం ఆర్టీపీపీ లో చేస్తున్న దీక్షలు రెండవ రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యుత్ సంస్థలో ఎన్నో ఏళ్ల నుంచి కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ తరహాలో మాదిరిగా సంస్థల్లో విలీనం చేసి నేరుగా జీతాలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల యొక్క 2022 పిఆర్సి అరి యర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ రిలే దీక్షలో సూరి బాబు, హరిచంద్ర రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, షబ్బీర్ ,వెంకట శివుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు, ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయ కుల మద్దతు తెలిపారు.కార్యక్రమంలో ఉద్యోగులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూసార పరీక్షతో అధిక దిగుబడి

## -వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పంట పొలాలను భూసార పరీక్షలు చేయిస్తే అవసరమయ్యే పోషకాలను అందించవచ్చని అధిక దిగుబడులు సాధించవచ్చని కమలాపురం వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో పొలం పిలుస్తోంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో అధికంగా యూరియా వాడడం వలన భూసారం తగ్గి పంటలలో చీడ పీడ సమస్యలు అధికమవుతుందని అన్నారు. పంటలలో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వాడుకోవడం వలన ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు పొందవచ్చని తెలిపారు. శనగ పంట విత్తడానికి 24 గంటల ముందు టేబుకొనాజోల్ రెండు గ్రాములు, లేదా విటావాక్స్ పవర్ 1.5 గ్రాములు లేదా ట్రైకోడెర్మా వీరేడ్ 5 మిల్లి లీటర్లు ఒక కేజీ విత్తనానికి పట్టించి విత్తన శుద్ధి చేయడం వలన వేరు కుళ్ళు విత్తనం ద్వారా వ్యాప్తి చెంది తెగులను నివారించవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సుజనా కుమారి మాట్లాడుతు పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అయిన పంట నష్టపరిహారం కనీస మాత్రల ద్వారా పంటల బీమా వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# జియావుద్దీన్‌ను పరామర్శించిన శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** అనారోగ్య కారణంగా అరుణాచల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి నాయకుడు జియా వుద్దీన్ ను టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి మంగళవారం కలిసి పరామర్శించి, ఆయన అనారోగ్య కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# బయనపల్లి ఉమామహేశ్వర ఆలయంలో బాల త్రిపురసుందరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని బయన పల్లిలో ప్రసిద్ధ ఉమామహేశ్వర ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజల మధ్య బాల త్రిపురసుందరి దేవికి విశిష్ట అలంకారం నిర్వహించారు. శారదా నవరాత్రుల సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఈ ప్రత్యేక అభిషేకం, అలంకార సేవలను నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారిని బాల త్రిపురసుందరి రూపంలో శోభాయమానంగా అలంకరించారు. పసుపు, కుంకుమాలతో చేసిన రంగురంగుల పుష్పాల తోరణాలతో ఆలయం శోభాయమానంగా కనిపించింది. అమ్మవారికి శుద్ధ మంగళ స్నానం నిర్వహించిన అనంతరం రత్నాల హారాలు, పట్టుబట్టలతో అలంకరించడమైంది. ఆలయ ప్రాంగణ మంతా భక్తులతో కిటకిటలాడింది. ఈ ప్రత్యేక సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం సమర్పించి, దీపారాధన నిర్వహించారు. భక్తులు 'అమ్మవారి బాల రూప దర్శనం'తో ఆహ్లాదానికి లోనయ్యారు. పూజా కార్యక్రమాల్లో స్థానిక ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరాలో నష్టాలను తగ్గించాలి

## సంతృప్తికర స్థాయిలో ప్రజలకు విద్యుత్ సేవలు అందించాలి

## సోలార్ రూఫ్ టాప్ ద్వారా గృహాలకు ఉచిత విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలు ఉండకూడదు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** గౌరవ విద్యుత్ శాఖ ఏపీఎస్ పి డి సి ఎల్ డైరెక్టర్ (టెక్నికల్) శ్రీ కె. గురవయ్య కడపలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కడప, వల్లూరు, పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె, సిద్దవటం మరియు ఒంటిమిట్ట మండలాల అధికారులతో విద్యుత్ సేవల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :**

విద్యుత్ సరఫరాలో నష్టాలు అధికంగా ఉన్నాయి వీటిని తగ్గించుటకు గట్టి చర్యల తీసుకోవాలని ఆదేశిం చారు ప్రజల సంతృప్తి స్థాయి కేవలం 59.53% మాత్రమే ఉందని, ఇది ఆందోళనకరమని పేర్కొన్నారు. వినియోగదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ, వారి సమస్యలను శ్రద్ధగా విని పరిష్కరించాలన్నారు. పి యం సూర్య ఘర్ పథకం ద్వారా గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ పొందే అవకాశాన్ని వివరించారు. తక్కువ వడ్డీ రేటుతో బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయని, 98,000 వరకు సబ్సిడీ ప్రోత్సాహకాలు లభిస్తున్నాయని తెలిపారు.ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. లో వోల్టేజ్ సమస్యలు నివారించేందుకు అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలను అరికట్టి, నిరంతర నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ యస్. రమణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ




హరి సేవ్య నాయక్, శ్రీ రమణా రెడ్డి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ ప్రసన్నంజనేయులు, ఇతర ఏ ఈలు, జేఈ లు, అకౌంట్స్ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి, బాలాజీ నగర్ విద్యుత్ కార్యాలయం మరియు 33/11 కెవి సబ్ స్టేషన్ ను పరిశీలించి, తగు సూచనలు అందించారు.

# రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించమంటే అహంకారంగా మాట్లాడతరా

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించమంటే అహం కారం గా మాట్లాడతరా అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి బదులుగా ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి పలు రకాల ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం, ప్రారం భోత్సవాలు చేయడం సరికాదని, ఇది రాజ్యాంగ విరుద్ధమని తెలిపానని గుర్తు చేశారు. వారు అటువంటి కార్యక్రమాలను ఆపకపోగా అహంకారంగా మాట్లాడారని, ఆయన తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన తండ్రి అనారోగ్య రీత్యా తనను ప్రజలకు అందుబాటులో వుండమని తెలిపారని, సోమవారం కూడా మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారని, ఎమ్మెల్యే లేని సమయంలో ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధమని, ఈ విధంగా నడుచుకుంటే ప్రజలే టిఢిపి వారిని ఆపనున్నారని వివరించారు. ఎమ్మెల్యే విధులు ఎమ్మెల్యే తనయుడు నిర్వహించవచ్చని పేర్కొంటున్న న్యాయవాది ఇ.వి.సుధాకర్ రెడ్డి, లెక్చరర్ అయిన బచ్చల పుల్లయ్య ల విధులు వారి భార్య లేదా కుమారుడు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. కాగా చంద్రబాబు వరదరాజులరెడ్డి



బదులుగా కొండారెడ్డినే అసెంబ్లీకి పిలిపించుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవ ఆలస్యం చేయమని తాము చెప్పలేదని ఎమ్మెల్యే ద్వారానే చేయాలని తెలిపామన్నారు. అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా విధులు నిర్వహిస్తే తమ పార్టీ అధికారంలోకి రాగానే చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందే అని వివరించారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి ని తమ ప్రభుత్వంలో శిక్షించలేని పక్షంలో రాజకీయాలకు స్వస్తి పలుకుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్టి, గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మిదేవి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, బలిమిడి వెంకట లక్ష్మి, మండల వైసీపీ బిసి సెల్ ఉపాధ్యక్షులు జంగయ్య, వైసీపీ నాయకులు రాయపురెడ్డి, పన్నీటి కాశయ్య, ఎస్టీ సెల్ నాయకులు వనం చిన్న గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో హెూమియో హెల్త్ క్యాంప్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్ కే ఆర్ ఎస్ కే ఆర్ (కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల) డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ బొటని ఆధ్వర్యంలో స్వస్థ నారి స శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వేముల సలీం భాషా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం శిబిరాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ఈరోజు మన కళాశాలలో ఉన్న విద్యార్థినుల కోసం మరియు ఉపాధ్యాయ బృందం కోసం గవర్నమెంట్ హెూమియోమెడికల్ కాలేజ్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల నుండి ( పాత రిమ్స్ ) డాక్టర్ షాకీర్ హుస్సేన్ విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ షాకీర్ హుస్సేన్ ఎండి విద్యార్థులను ఉద్దేశించి వారికి సంబంధించిన ఆహారపు అలవాట్లు నిద్ర నీరు తీసుకోవడం వంటి విషయాలను వివరిస్తూ రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ మానసిక సంబంధమైన సమస్యలు ఈట్ రైట్ మొదలగు అంశాల గురించి వివరించి అనంతరం స్టాఫ్ మరియు విద్యార్థులు అందరికీ పరీక్షలు నిర్వహించి వారికి మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోటనీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కార్యక్రమం మా ఉపాధ్యాయ బృందానికి మరియు



విద్యార్థులకు చాలా ఉపయోగకరమైనదని తద్వారా వారి యొక్క సమస్యలను డాక్టర్ గారికి తెలిపి వారి నుండి సరియైన మందులను తీసుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది విద్యార్థులకు అవగాహన కల్పించి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షాకీర్ హుస్సేన్ సర్ తోపాటు డాక్టర్ దీప్తి డాక్టర్ శివకుమార్ , డాక్టర్ నషీమా గారు విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించి వారికి మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమం చివరగా అనురాధ బోటనీ లెక్చరర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే ఊరుకునేది లేదు

## కడప డిఎస్పి వెంకటేశ్వర్లు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో ప్రయాణికులకు వాహన దారులకు ఇబ్బందులు కలగజేస్తూ రోడ్డు లో తోపుడుబండ్ల పై వ్యాపారం చేస్తు ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని కడప డిఎస్పి వెంకటేశ్వర్లు హెచ్చరించారు, మంగళవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా డిఎస్పి వారితో మాట్లాడుతూ నగరంలో ఎక్కడ కూడా తమ షాపుల పరిధిలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వ్యాపారం చేసుకోవాలని వారికి తెలిపారు, దుకాణాల ముందు వస్తువులను రోడ్డులో అడ్డదిడ్డంగా పెట్టి పాదా చారులకు వాహనదారులకు ఇబ్బందులు కలగ చేస్తే చలనాలు వేసి కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా తమ షాపులను నిర్వహించుకోవాలని వారికి సూచించారు, సంధ్య సర్కిల్, మహావీర్ సర్కిల్ , కోటి రెడ్డి సర్కిల్, వన్ టౌన్ సర్కిల్ , సి యస్ ఐ సర్కిల్, పాత బస్టాండ్, అప్సర సర్కిల్ , వై జంక్షన్ నుండి సంజన్న సర్కిల్ వరకు మొదలగు మెయిన్ సర్కిల్ యందు వ్యాపారం నిర్వహించే దుకాణదారులు రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు చేయడం వలన ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలుగుతుందని, నిర్దేశించిన ప్రదేశం లోనే వారు వ్యాపారాలు చేసుకొనేవిధంగా చూడవలసినదిగా ట్రాఫిక్ ఎస్సై జయరాములు కు పలు సూచనలు చేశారు. వై వి స్ట్రీట్, బి కె యం వీధుల యందు రోడ్డుమీద ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడవ లసినదిగా ఆదేశించారు, అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ జయరాములు మాట్లాడుతూ వాహనాలు ఎక్కడబడితే అక్కడ పార్క్ చేసి ప్రజలకు అసౌకర్యం రాకపోకలకు అడ్డంకులు కల్గిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుం టామన్నారు, . రహదారులపై అడ్డదిడ్డంగా పార్క్ చేసిన వాహనాల కోసం కొత్తగా వెహికల్ వీల్ లాక్స్ చేయడంతో పాటు కేసులు నమోదు చేసి వాహనం జప్తు చేస్తామన్నారు, నగరంలోని వ్యాపారస్తులందరూ సహకరించి ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# కే.యస్.ఆర్.యంలో అట్టహాసంగా ఆరబ్ధ - ఫ్రె షర్స్ ప్రోగ్రామ్




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** స్థానిక కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ లో జరిగిన తొలి సంవత్సరం విద్యార్థుల ఫ్రెష్యర్స్ ప్రోగ్రాం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కె ఓ ర్ ఆడి టో రియం లో అట్టహాసంగా జరిగింది. ఈ కార్య క్రమం ద్వారా విద్యార్థులకు వారి విద్యా ప్రయాణం ఎలా ఉండాలి, చదువుపై దృష్టి ఎలా పెట్టాలి, క్యాంపస్ వాతావరణం ఎలా ఉంటుంది వంటి విషయాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమం లో కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ జ్యోతి ప్రజ్వలన తో మరియు గణపతి పూజతో ప్రారంభమైంది మరియు విద్యార్థులను అభినందించారు. కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలు, మరియు భవిష్యత్తులో ఒక మంచి విద్యార్థి ఎలా ఎదగాలి అనే విషయాలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ కొత్త ప్రయాణాన్ని ఆరంభించారు అనంతరం ప్రతి డిపార్ట్మెంట్ యొక్క ఫ్యాకల్టీ సభ్యులు తమ పరిచయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం విద్యార్థులకు బ్రాంచ్ వైస్ ఎంటర్టైన్మెంట్ గేమ్స్ కండక్ట్ చేశారు.భోజన అనంతరం మధ్యాహన్నం నుంచి కల్చరల్ ప్రోగ్రామ్స్ జరిగాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ న్ ప్రసాద్, హెచ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ రామచంద్ర రెడ్డి, కాలేజ్ కల్చరల్ హెడ్ డాక్టర్ వీర శంకర్ ఇతర అధ్యాపకులు మరియు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక స్మార్ట్ రైస్ కార్డులు

## సహకార సంఘం చైర్ పర్సన్ పంపిణీ




**రాజుపాళెం,మేజర్న్యూస్ :** రేషన్ పంపిణీలో అవకతవకలు నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వంకొత్తగా స్మార్ట్ రైస్ కార్డులను అందించడం జరుగుతుందని పి టంగుటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ మానికిందిఖాదర్ బాషా టిడిపి పార్లమెంట్ తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డిలు అన్నారు మంగళవారం టంగుటూరు గ్రామ సచివాలయంలో కొత్తస్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు టంగుటూరు కొట్టాల గ్రామానికి సంబంధించి1230 స్మార్ట్ రైస్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులతో అవకతవకలు నివారించి పేదలకు సరుకుల సరఫరాను సులభతరం చేస్తాయన్నారు ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి సరళ గ్రామ పంచాయతి అధికారి బాబు తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**మైదుకూరు మేజర్న్యూస్ :** ఆశావర్కర్ల కు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్, ఏఐటిసి అనుబంధం ఆధ్వర్యంలో మైదుకూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి ఆశా వర్కర్ సీనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సువాసిని, మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పివి రమణమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని వెంటనే అమలు చేయాలని బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆశావర్కర్లకు 26వేల కనీస వేతనం ఇవ్వాలని. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని. అలాగే ఆశాకార్మికులను మెడికల్ ఎంప్లాయిస్ గా గుర్తించాలని. మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో స్థానిక మండలాల్లో ఎమ్మార్వో కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయడం జరిగిందని అలాగే అన్ని జిల్లా కేంద్రాల వద్ద జిల్లా కార్యాలయాల వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సమావేశాల్లో ఆశా సమస్యలను పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ నాయకురాలు సావిత్రి, మున్ని, విజయ,మున్వర్, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి అరెస్ట్

## కేసు నమోదు చేసిన పోలీసులు.

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి ఉత్తర్వుల మేరకు ఏఎస్ఐ మూర్తి బుధవారం పట్టణంలోని పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు నడుపుతున్న వ్యక్తులను బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేయగా, మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడిపిన వ్యక్తిని అరెస్ట్ చేసి అతడి వాహనమును సీజ్ చేసి కేసు నమోదు చేశారు

# టీడీపీ నగర కమిటీ సభ్యులకు సన్మానం



**కడప రూరల్ – మేజర్న్యూస్ :** టీడీపీ కడప నగర కమిటీకి ఎన్నికైన కొత్త సభ్యులను ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాసరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నదే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు కడప నగర అభివృద్ధి, పార్టీ కార్యకలాపాల విస్తరణలో ముందుండాలని ఆశిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో నగర కమిటీకి చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ వైఖరి విడ్డూరం – డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్న్యూస్ :** జీఎస్టీ విషయంలో ప్రధాని మోడీ వైఖరి విడ్డూరంగా ఉందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆయా వస్తువుల ధరలు భారీగా తగ్గుతాయని, దసరా, దీపావళి పండుగలు ముందుగానే వచ్చేసాయని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలను ఊదర గొట్టారన్నారు. అయితే జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వచ్చిన మొదటి రోజే ఆచరణలో వైఫల్యం చెందినట్లు మండిపడ్డారు. ప్రజలకు వాతలు పెట్టి తర్వాత పూత రాసినట్లు మోడీ వైఖరి అని దుయ్యబట్టారు. ఎనిమిదేళ్ల పాటు ట్యాక్స్ రూపంలో పీల్చి పిప్పి చేశారన్నారు. ఐదు శాతం స్లాబ్ తో ఒక స్లాబ్ మాత్రమే పెట్టాలని, రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, మోడీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. నాలుగు స్లాబ్ లను రెండుగా కుదించి ఏదో ఘన కార్యం చేసినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. దీనికి ఏపి సిఎం చంద్రబాబు తానా అంటే తందాన అనడం హాస్యాస్పదమన్నారు. ప్రజల పట్ల అభిమానం ఉంటే ఐదు శాతం స్లాబ్, ఒకటి మాత్రమే పెట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. జీఎస్టీ సంస్కరణలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# 14 మద్యం సీసాలు స్వాధీనం

## కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి.

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల మండలం దాసరిపల్లి గ్రామానికి చెందిన ఎదుర్ల నాగేంద్ర అను అతను పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల వద్ద అనుమతి లేకుండా అక్రమంగా తీసుకు వెళుతున్న 14 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అతనిపై ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేశారు.

# వ్యక్తి కనపడుట లేదు, ఎవరికైనా తెలిస్తే క్రింది నెంబర్లకు తెలపండి,



**మైదుకూరు మేజర్న్యూస్ :** కడప జిల్లా, మైదుకూరు మండలం,తిప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆకుల పెద్ద సుబ్బారాయుడు(65) మంగళవారం మధ్యాహ్నం 4గంటల సమయంలో ఒంటరిగా ఇంటి నుండి బయలుదేరి మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ లో దిగడం జరిగిందని తర్వాత కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు మైదుకూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఇతనికి నలుగురు కుమార్తెలు. అందరికి పెండ్లిడ్లు అయిపోయాయి. ఇతను కొద్ది రోజుల క్రితం స్ట్రోక్ రావడంతో కడప జగదీశ్వర్ న్యూరో కేర్ లో హార్ట్ సర్జరీ జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి మతి స్థిమితం సరిగా లేదని ఇతని ఆచూకి ఎవరికైనా తెలిస్తే దయచేసి ఈ నెంబర్ లకు తెలియపలచగలరని అతని మేనల్లుడు సూర్య నారాయణ మొబైల్ నంబర్స్ 8500229410, 9000183410, 9014939311.

# రక్తదానం నిర్వహించిన భాజపా నాయకులు



**ఖాజీపేట మేజర్న్యూస్ :** ఖాజీపేట మండల బిజెపి నాయకులు మైదుకూరు నందు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం నందు పాల్గొని రక్తదానాన్ని చేశారు. వివరాల్లోకి వెళితే ఖాజీపేట మండల భాజపా నాయకులు మంచాల రాజశేఖర్ రెడ్డి , మాలకొండయ్య లు భాజపా ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా ఖాజీపేట నాయకులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్యునికి అందుబాటులోకి ధరలు తీసుకుని రావటం కోసం జిఎస్టి స్లాబులను తగ్గించడం వలన దాదాపు 375 రకాల వస్తువుల ధరలు సామాన్యులకు ప్రత్యేకించి మధ్యతరగతి కుటుంబీకులకు అందుబాటులోకి వచ్చాయని అందుకు గౌరవ సూచకంగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భాజపా నాయకులు మాలకొండయ్య ఆచారి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితా నుండి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి భారతదేశాన్ని చేర్చడమే లక్ష్యం గా శ్రమిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు మైదుకూరు భాజపా నియోజకవర్గ సమన్వయకర్త మాచునూరు సుబ్బరాయుడు , భాజపా నాయకులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాల కోసం నిరుద్యోగులు ఎదురుచూపు

## ఇంటర్వ్యూ లకే పరిమితమైన సబ్సిడీ రుణాలు అర్హుల జీవితాల్లో వెలుగులు నింపేనా

**చెన్నూరు మేజర్న్యూస్ :** ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీ రుణాలు కోసం నిరుద్యోగులు ఎదురుచూపులు చూస్తున్నారు.నిరుద్యోగుల కోసం చేపట్టిన రుణాలు కేవలం ఇంటర్వ్యూలకి పరిమితమవడంతో రుణాలు ఎప్పుడు ఇస్తారో అని ఎదురుచూడక తప్పడం లేదు.ఇప్పటికైనా అమలుకు నోచుకుని అర్హుల జీవితాల్లో వెలుగులు నింపేనా అని పలువురు ఇంటర్వ్యూలకి వెళ్లిన నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వం నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చే దిశగా చెన్నూరు మండలానికి గాను 50 శాతం సబ్సిడీ కింద వివిధ రకాల యూనిట్ల కోసం మొత్తం 42 యూనిట్లకుఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఇప్పటికీ 7 నెలలు గడుస్తున్నా కేవలం ఇంటర్వ్యూలు జరపడమే కానీ వాటిని ఎక్కడ అమలుపరిచిన దాఖలాలు లేవనే చెప్పాలి.ఈ 42 యూనిట్లుగాను చెన్నూరు ఎస్బిఐ నుంచి 77 ,చెన్నూరు, రామనపల్లె ఆంధ్ర ప్రగతి బ్యాంకుల నుంచి 59 మంది మొత్తం 148 మందికి మూడు బ్యాంకుల మేనేజర్లు,మండల అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరపడంతో సరిపెట్టుకున్నారు.ఇది ఇలా ఉంటే ఆన్లైన్ ద్వారా 414 మంది దరఖాస్తులు చేసుకోవడంతో అందులో కేవలం 148 మంది మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.నిరుద్యోగ యువత ఎంతో ఆశతో పలు రకాల యూనిట్ల ద్వారా ఉపాధి పొందవచ్చు అని తలంపుతో ఎంతో ఆత్రుతతో దరఖాస్తు చేసుకోవడం అటు ప్రభుత్వం కానీ ఇటు అధికారులు కానీ ఈ ఇంటర్వ్యూలకు నిర్వహణ పైన కానీ రుణాలు ఇవ్వడం పై కానీ ఎటువంటి శ్రద్ధ తీసుకోకపోవడంతో నిరుద్యోగ యువత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.నిరుద్యోగులకు కనీసం నిరుద్యోగ భృతి అంటే అమలు చేయకపోయినా, కనీసం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం ముందుకు రావాలని కోరుకుంటున్నారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సబ్సిడీ రుణాల అందుకోవడం ద్వారా ఎంతో మంది యువత జీవితాలకు దారి చూపిన సంఘటనలు ఉన్నాయి.సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అగ్రమగామిగా ఉన్నకూటమి ప్రభుత్వంలో కేవలం వృద్దులకు, వికలాంగులకు,అమలు చేయడంలో నేనా? యువత జీవితాల్లో ముందడుగు వేయడంలో ప్రభుత్వం పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నట్టుండి హడావుడిగా ప్రకటన చేయడం ఇంటర్వ్యూల జరపడంతో ఓ 42 మంది జీవితాలకు ప్రభుత్వం భరోసా ఇస్తున్నారని ఆనందపడే లోపే వారి ఆశలు అడియాశలుగా మారిపోయాయని యువత ఆవేదన వ్యక్తం చేస్తుంది. 16వేల ఉపాధ్యాయ పోస్టులను మూడు నెలల లోపే రాష్ట్రవ్యాప్తంగా పూర్తిచేసిచేసి అర్హులైన నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఎందుకని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనాప్రభుత్వం తగువిధంగా స్పందించి సబ్సిడీ రుణాలు అమలుకు నోచుకునేటట్లు చేయాలని నిరుద్యోగులు కోరుకుంటున్నారు.

## వాసవిమాత దేవికి ప్రత్యేక పూజలు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** దసరా శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రెండవ రోజు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు, వల్లూరు మండల పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో (అమ్మవారి శాల) మంగళవారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, సాయంత్రం వాసవి మాత రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు..

## మాలే గంగమ్మకు విశేష పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో "మాలే గంగమ్మ" దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించడం జరిగిందని వార్డు కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన, గాయత్రీ దేవి నామస్మరణ, తదితర పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం దేవి శరన్న వరాత్రులను పురస్కరించుకొని అమ్మవారిని శ్రీ గాయత్రిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు తిలకించేందుకు భక్తులకు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు అందుకోవడం జరిగిందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గజలక్ష్మీదేవి అలంకారం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్లుల సందర్భంగా శ్రీవాసవి మాతా, మంగళవారం భక్తులకు శ్రీగజలక్ష్మీ దేవి అలంకారంతో దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏటా దసరా శరన్నవరాత్లులను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు కూడా పోటెత్తి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారని వెల్లడించారు. ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

## మహాలక్ష్మి దేవి, ధాన్యలక్ష్మి దేవి అలంకారలో భక్తులను అనుగ్రహించిన అమ్మవారు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాలలో భాగంగా స్థానిక పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం నుండి అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ధాన్యలక్ష్మి దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ధాన్యలక్ష్మి దేవి అలంకారాన్ని, ఆలయ మూలవిరాట్టులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ గాయత్రి దేవి అలంకారంలో వాసవిమాత



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** దసరా నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా మైదుకూరు అమ్మవారిశాలలో ఆర్యవైశ్య పాలక వర్గం ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు ఘనంగా నిరహిస్తున్నారు. ఈ దేవీ నవరాత్రుల్లో రెండో రోజు మంగళవారం వాసవిమాత శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని భక్తితో ధ్యానించుకుని, ఆ సర్వమంగళ స్వరూపాన్ని మనస్సులో ప్రతిష్టించుకుంటారు. చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి తేజోవంతమైన అయిదు ముఖాలతో జ్ఞాన జ్యోతులను వెదజల్లుతూ ఉంటుంది. శంఖం, చక్రం,గదా, అంకుశం ధరించి, శోభనమూర్తిగా కొలువై ఉంటుంది. ఆదిశంకరులు ఆరాధించిన ఈ గాయత్రీ దేవిని వీక్షిస్తే మనసు పులకితమౌతుందని దైవ శక్తులకే మూలాధారం శ్రీ గాయత్రీ మాత అని భక్తుల నమ్మకం. పంచముఖాలు కలిగిన ఈ మాత పంచభూతాలకు ప్రతీక. విశ్వ క్షేమానికై గాయత్రీ దేవి అర్చన అత్యంత ఆవశ్యకం. అందుచేతనే ఈ శరన్నవరాత్రులలో గాయత్రీ దేవిఉపాసన విశిష్ఠంగా పొందుపరిచారు దైవజ్ఞులు. శ్రీ గాయత్రీ దేవి అష్టోత్తరంతో అమ్మ వారికి షోడశోపచార పూజ గావించి, వీలైనన్ని సార్లు గాయత్రీ మంత్రాన్ని పఠించి అమ్మకి వడపప్పు, పానకం, పచ్చి చలిమిడితో పాటు అల్లపు గారెలు నివేదన చేస్తే అమ్మవారు మనలను చల్లగా కాపాడుతారు. శ్రీ గాయత్రి దేవి అమ్మవారికి ఉదయం 8గంటలకు ప్రాతఃకాల పూజ, చండిపారాయణం, దేవి పంచసూక్త హోమము, వాసవి మాత మూల మంత్ర హోమం, చండి హోమం జరుపడం జరిగింది. అమ్మవారిని భక్తులు తండప తండాలుగా వచ్చి దర్శించుకొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళగౌరీ అలంకారం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం మంగళగౌరీ దేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించి, సాయంత్రం అమ్మవారికి మంగళగౌరీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



వేంపల్లె ఓం శాంతి భవన్లో శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం...

## శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు



**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** చెన్నూరులోని పడమటి వీధిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవాలయంలో నిర్వహిస్తున్న దశరా శరనవరాత్రి వేడుకలలో భాగంగా 2వ రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## చాముండేశ్వరి అమ్మవారికి బ్రాహ్మణీ అలంకారం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎంఆర్ కాలనీలో వున్న అవధూత దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్యనారాయణ స్వామి ఆలయంలో చాముండేశ్వరి అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం బ్రహ్మణి దేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించి, సాయంత్రం అమ్మవారికి బ్రహ్మణి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



బద్వేల్ అమ్మవారిశాల లో రెండవ రోజు రాజరాజేశ్వరి దేవి అలంకారం.



దేవి నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు బద్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకొన్నారు.

## మన ఊరి దుకాణాలలో షాపింగ్ చేద్దాం

**ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్**



**కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిఎస్‌టి తగ్గినా తగ్గకపోయినా, అవసరం ఉన్నా లేకపోయినా మనం ఆన్‌లైన్ షాపింగ్ చేసే అలవాటు పెరిగిపోతోంది. మనం నిజంగా ఆలోచిస్తే, ఈ తరహా షాపింగ్ వల్ల మన ఊరి ప్రజల చేతుల్లో ఉండాల్సిన డబ్బు పెద్ద పెద్ద కంపెనీల దగ్గరకు చేరిపోతుంది. ఒక్కసారి ఊహించండి, మనం మన ఊరిలో ఉన్న దుకాణంలోనే కొనుగోలు చేస్తే, ఆ వ్యాపారి తన కుటుంబాన్ని, తన అవసరాలను మన ఊరిలోనే తీరుస్తాడు. అలా మన ఊరి డబ్బు మన ఊరిలోనే తిరుగుతుంది, మన అవసరాలకు, మన అభివృద్ధికి సహాయం అవుతుంది. అందుకే, మన ఊరికి ఉపయోగపడే మంచి పని చేద్దాం. మనం అందరం కలిసి మన ఊరి దుకాణాల్లోనే షాపింగ్ చేద్దాం. మన డబ్బు మన గడ్డపై నిలబడితే, మన జీవితం మెరుగవుతుందన్నారు.

## సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మంగళవారం డీఈవో ఆఫీస్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) షంశుద్దీన్‌కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎద్దు రాహుల్, వీరపోగు రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు గా ప్రకటించడం జరిగింది. అయినా కూడా కడప జిల్లాలో ఉన్నటువంటి అన్ని పాఠశాలలు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా క్లాసులు నిర్వహిస్తున్నారు. విషయం తెలిసిన కూడా మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రవర్తించడం సరికాదని వారు అన్నారు. ఇప్పటినుంచైనా సెలవు దినాలలో క్లాసులు నిర్వహించకుండా సెలవు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో క్లాసులు నిర్వహించేటువంటి విద్యాసంస్థలను అడ్డుకొని వారిపై చర్యలు తీసుకునేంత వరకు ఉద్యమిస్తామని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంపల్లి అజయ్ పాల్గొన్నారు.

## కంపు కంపుగా పొట్టి శ్రీరాములు వీధి

**రోగాల బారిన పడుతున్న వీధి ప్రజలు**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని పొట్టి శ్రీరాములు వీధిలో వర్షాకాలం వస్తే ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్డుపై రోజుల తరబడి నీరు నిల్వ ఉంటుంది. ఈవర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసన, దోమల బెడద సమస్య అధికం అవుతుంది. దీనితో ప్రజలు ఆసుపత్రి పాలు కావలసి వస్తుంది. దీనిపై ఆ వీధి వాసులు పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకునే నాధుడే లేరు. ప్రస్తుతం ఆ వీధివాసులు ఈ సమస్యపై పోరుమామిళ్ల మండల జనసేన నాయకులు శీలం శెట్టి లక్షమయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## మహిళలు,పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యమే

**స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్- డాక్టర్ షేక్ రోషిణి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మహిళలు, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపడుతుందని ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ షేక్ రోషిణి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చింతకుంట-1 విలేజ్ హెల్త్ సెంటర్ నందు జరుగు స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరము నుద్దేశించి డాక్టర్ రోషిణి మాట్లాడుతూ మహిళలు,పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో 'స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ అనే ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని ఇందులో ప్రసూతి, చిన్న పిల్లలు, కంటి, ఈఎన్టీ, దంత, సైకియాట్రీ, డెర్మటాలజీల యందు వైద్య సేవలు అందించబడతాయని,మహిళలకు హిమోగ్లోబిన్ స్థాయి, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని గర్భిణి మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేయడం జరుగుతుందని అలాగే పౌష్టికాహారం ప్రాధాన్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించబడుతుందని తెల్పడమైనది.ఈ కార్యక్రమంలో ఎమ్ పీ హెచ్ఈ ఓ.రాజగోపాల్, సిహెచ్ఓ విజయ కుమారి, పిహెచ్ఎన్ శాంత కుమారి, మరియు సూపర్వైజర్స్, సీహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి , ఏఎన్మ్స ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుని సమస్యను అధికారులు పరిష్కరించాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జయచంద్ర**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా ఉన్నతాధికారులు మానవత్వంతో స్పందించి చాపాడు మండలం శ్రీరాముల పేట దళితవాడకు చెందిన కుచ్చుపాప నరసింహులు భూ సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జయచంద్ర మాదిగ కోరారు. మంగళవారం స్థానిక ప్రకాష్ నగర్ లోని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.చాపాడు మండలంలో గల బూడిదపాడు పొలం సర్వేనెంబర్ 90-2 ఏ నందు 40 సెంట్లు వ్యవసాయ భూమి కె.నరసింహులు నాయనమ్మ కె. సుబ్బమ్మ పేరుతో డీకేటి పట్టా ఉందన్నారు. వృద్ధురాలైన ఆమె మరణించిందన్నారు. కాగా నాటి నుండి ఆ భూమిలో వరి పంట సాగు చేసుకుంటూ వారి కుటుంబం జీవనం సాగిస్తుందన్నారు. గత 2022 సంవత్సరం వరకు 1బి అడంగల్, పట్టాదారు పాస్ పుస్తకం కూడా సుబ్బమ్మ పేరుతో ఆ భూమి ఉందన్నారు. భూముల రీ సర్వేలో భాగంగా నాటి మండల రెవెన్యూ అధికారులు ఆన్లైన్ నుండి ఆమె పేరు తీసివేయడం బాధాకరమన్నారు.అనంతరం బాధితుడు నరసింహులు మాట్లాడుతూ తమ నాయనమ్మ పేరుతో ఉన్న ఆ భూమిలోకి తమ గ్రామానికి చెందిన నల్లగొండ మల్లికార్జున దౌర్జన్యంగా ప్రవేశించి వరి పంట సాగు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు సంబంధిత తహసీల్దారు ను కలిసి న్యాయం చేయాలని కోరినా ఏమాత్రం స్పందించడం లేదన్నారు.తమ భూమిని ఆక్రమించుకున్న మల్లికార్జున సంబంధిత తాసిల్దార్ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో అతనికి వత్తాసు పలుకుతూ తమ కు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సమస్యను ఇటీవల జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన తీసుకెళ్లగా బాధితులైన తనకే న్యాయం చేయాలని సిఫారసు చేయడం జరిగిందన్నారు.స్థానిక అధికారులు.. ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ భూఆక్రమణదారునికే వత్తాసు పలుకుతున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ స్పందించి వాస్తవాలు విచారించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు

## నేటి నుండి కాశి నాయన మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**కాశినాయనమండల తహశీల్దార్ వెంకట సుబ్బయ్య**



**బద్వేల్ (కాశినాయన) మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టినస్మార్ట్ రేషన్ కార్డులను సచి వాలయ సిబ్బంది, రేషన్ షాప్ లునిర్వహిస్తున్నడీలర్లు కలిసి కాశినాయన మండలంలోని 22 చౌకదుకాణాలు పరిధిలోని గ్రామాల్లోని లబ్దిదా రులకుబుధవారంనుండి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయ నున్నారని కాశినాయనమండల తహశీల్దార్ వెంకట సుబ్బయ్య, డిప్యూటీతహశీల్దార్ రవిశంకర్‌లు తెలిపారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో స్మార్ట్‌రేషన్ కార్డుల నూతన మిషన్‌లో డీలర్ల ఆధార్ మ్యాపింగ్, ఐరీష్ కార్డుల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి లబ్దిదారునికి సచివాలయ ఉద్యోగులు డీలర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తారన్నారు. ఎవరైనా వచ్చినప్పుడు గ్రామంలో లేకుండా బయటకు వెళ్లి ఉంటే మిగిలిన కార్డులు డీలర్ దగ్గరఉంటాయని, అక్కడ వేలిముద్ర వేసితీసుకోవచ్చన్నారు. అందరికిప్రభుత్వం అందించే నిత్యావసర వస్తువులు సకాలంలో అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, డీలర్లుబాలస్వామీ, జమాలయ్య, పొలయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయం లాభదాయకం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**స్థిరమైన ఉద్పాదకత సాధించాలి**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చవచ్చని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని బోర్డు రూమ్ హాలులో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులు, ఇఫ్కో(ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్) ప్రతినిధులు, సుస్థిర వ్యవసాయ కేంద్రం ప్రతినిధులు, నాబార్డ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వ్యవసాయంలో నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభించాలన్నారు. రైతులు సాంకేతికత పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తక్కువ ఖర్చుతో అధిక ఉత్పాదికత సాధించి రైతులకు లాభాలు వచ్చేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద వేముల వేంపల్లి ఒంటిమిట్ట మండలాలలో ఇప్పటికే అరటిపంటల్లో ఈ పద్ధతిని అవలంబిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు 1000 ఎకరాల్లో దాదాపు 500 మంది రైతులు ఈ విధానాన్ని పాటిస్తూ మంచి క్వాలిటీ పంటను ఉత్పత్తి చేసి తమ ఉత్పత్తులను ఆ గ్రామంలోని విక్రయించేలాగా చర్యలు చేపట్టామని తెలిపారు. రాబోవు కాలంలో వీటిని జిల్లా అంతట విస్తృతంగా అమలు చేసి సుస్థిర స్థిరమైన ఉత్పాదకతను సాధించేలాగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలో మైక్రో ఇరిగేషన్ వ్యవసాయంలో కూడా అధునాతన పద్ధతులను అవలంబించి బనానాతో పాటు పసుపు, చీని, ఫ్లోరికల్చర్ లో ఈ విధానాన్ని పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ సాగులో మొబైల్ అప్లికేషన్ ద్వారా వాటర్ మేనేజ్మెంట్ పవర్ మేనేజ్మెంట్ తదితర అంశాలకు సంబంధించిన పద్ధతులను ఆయన పరిశీలించారు. అలాగే రైతులకు మార్కెట్ ధరలను అందుబాటులో తెచ్చి రైతులు మరింత లాభపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉత్పత్తి అయ్యే అరటిపంటలను అంతర్జాతీయ మార్కెట్లోకి తీసుకెళ్లి అత్యధిక లాభాలు చేకూర్చే లాగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు నాబార్డ్, ఇఫ్కో సుస్థిర వ్యవసాయ కేంద్ర ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. అలాగే జిల్లాలో మరింత మంది రైతులు అత్యాధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకునేలా మార్పు తీసుకురావాలని అధికారులకు సూచించారు. ముందుగా ఇఫ్కో ప్రతినిధులు సుస్థిర వ్యవసాయం కేంద్రం ప్రతినిధులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి చంద్రా నాయక్,ఏపీ ఎం ఐ పి వెంకటేశ్వర్లు , నాబార్డ్ ఏజీఎం విజయ్ విహారి, లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, వ్యవసాయ, మైక్రో ఇరిగేషన్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గజలక్ష్మి దేవి అలంకారంలో అంకాలమ్మ అమ్మవారు




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణ పరిధి నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవి ఆలయంలో రెండవ రోజు అమ్మవారు శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో అంకాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఆస్వియుజ శుద్ధ విదియ రెండవ రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజల అనంతరం పట్టు వస్త్రాలంకరణ, ధూప దీప నైవేద్యాలు, మహా మంగళహారతి అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు రెండవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం గజలక్ష్మి దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరుగుతుందని, ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణే లక్ష్యంగా కృషి



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం పేరక పోయి మురుగునీరు నిలబడం వల్ల దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉండ టమే కాకుండా చెత్త చెదారం పేరుకుపోయి కాలువలు నిండి రోడ్లపైకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కడప నగరపాలక సంస్థ వైద్యాధికారి డాక్టర్ రమేష్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని నార్త్ జోన్‌లో క్లాప్ సిబ్బంది చెత్త సేకరణను పరిశీలించారు, అనంతరం వెస్ట్ జోన్‌లోనీ అలంకానిపల్లె దస్తగిరి పేటలో డ్రైనేజీ వ్యవస్థ కాలు వలు నిండి ఉండడం చూసి వాటిని తక్షణమే శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేసి దో మలను నివారించాలని పేర్కొన్నారు,. అన్ని డివిజన్లో సంబంధిత అధికారులు దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్‌లు నాగసుబ్బయ్య, పూజిత్ రెడ్డి, చలపతి, సెక్రటరీలు సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బద్వేల్‌లోని మహాలక్ష్మి దేవస్థానంలో రెండవ రోజు ధనలక్ష్మీదేవి అలంకారం

# పశువులకు ఉచిత గర్భకోశవ్యాధుల చికిత్స శిబిరం, లేగదూడల ప్రదర్శన



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలము లోని రామన్నోతలపల్లె గ్రామంలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ పశుగా మీనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించాము. ఈ కార్యక్రమానికి ఉపసంచారకులు డాక్టర్ డి డి,రవీంద్ర రెడ్డి, మాట్లాడుతూ ఆ గ్రామంలో 49 దూడలకు ఏలిక పాముల మందు తాగించాము. 52 వాడు రైతులకు మినరల్ బ్లాక్ మిక్సర్ అందజేశాము, ఎముకల పొడి, కాల్షియం టానిక్, రైతులకు అందజేశామని ఆయన అన్నారు. డాక్టర్, డిల్, డిఎ, శివరాతురెడ్డి ఆ గ్రామంలో దాదాపు 1000 గొర్రెల కు, డీవార్మింగ్ మందు మరియు మినరల్ బ్లాక్ మరియు లివర్ టానికులు వారికి అందజేశామని ఆయన అన్నారు. డాక్టర్ మంగేష్ మాట్లా డుతూ ఆవులు మరియు ఏనుముల మూడు నెలల దూడలను 35 జూడలను ఒకచోటకు రైతులతో తీసుకువచ్చి ఆ దూడలను మూడు విధాలుగా విభజించి బాగా పుష్టికరంగా ఉన్న దూడల రైతులకు, ఫస్ట్ ప్రైజ్, మధ్యరకంగా ఉన్న దూడల రైతులకు, రెండవ ప్రైజు, మూడవ దశలో ఉన్న దూడల రైతులకు మూడవ ఫైజుగా విభజించి ప్రైజులు ఇచ్చామని ఆయన అన్నారు. డాక్టర్ అరవిందర్ రెడ్డి మాట్లాడుతూ పాడు రైతులు ప్రతి ఒక్కరు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి పాడి రైతు పచ్చిగడ్డితోపాటు ఎండు గడ్డి వేస్తేనే పాల శాతం బాగా వస్తుందని రైతుకు లాభసాటిగా ఉంటుందని ఆయన రైతులకు వివరించారు. డాక్టర్ రఘు బాల క్రిష్ణ, మాట్లాడుతూ లేగు దూడల ప్రదర్శనలో పాల్గొన్న రైతులకు ప్రైజులు గెలుచుకున్న రైతులకు రైతులు ప్రైజులు మెండర్ బ్లాకు, మిండర్ మిక్సర్, ఒక క్యారియర్, అందజేశామని ఆయన అన్నారు. డాక్టర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ లేక దూడల ప్రదర్శనలో భాగంగా పాడే రైతులు దూడలుకు పుట్టినప్పుడు నుండి మూడు నెలల వరకు బాగా పాలు వదిలితే మంచిగా ఎదిగి ఆ దూడలతోనే అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. రైతులకు కూడా బాగా లాభసాటిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమములో పారా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అరటి పెంపకంపై మెళకువలు

## సిఎస్ఐ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** అరటి పెంపకంపై రైతులు మెళకువలు పాటించాలని సుస్థిర వ్యవసాయ కేంద్రం కోఆర్డినేటర్ ఆదినారాయణ సూచించారు. మంగళవారం మండలంలోని బక్కన్నగారిపల్లి గ్రామంలో రైతులకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం అరటి పిలకల ఎంపిక నుంచి పంట కోత వరకు రైతు ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రాసెసింగ్ ద్వారా చేయాల్సిన ఉత్పత్తులను వివరించారు. అరటి పిలకలు పులివెందుల ఏపి కార్ల్ లో అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే నాణ్యత ప్రమాణాల గురించి తెలియజేశారు. సిఎస్ఐ డిపిఎం ప్రవీణ్, నాబార్డు డిడిఎం విజయ విహారి, జిల్లా ఎల్డిఎం జనార్దన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



బద్వేల్‌లోని భద్రకాళి సమేత వీరభద్ర దేవస్థానం నందు రెండవ రోజు రాజరాజేశ్వరి దేవి అలంకారం



బద్వేల్‌లోని శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానంలో రెండవ రోజు అలంకారం కూర్మావతారము

# బోదేద్దులపల్లెలో కార్యకర్తను పరామర్శించిన టీడీపీ నేత పుత్తా నరసింహారెడ్డి పరామర్శ



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం బోడెద్దులపల్లి గ్రామానికి చెందిన యూనిట్ ఇంచార్జ్ రెడ్డి భాష ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మంగళవారం స్వయంగా బోడెద్దులపల్లికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు నాగిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబు, మండల టీడీపీ ఐటీ విభాగం ఛాంపియన్ దర్బార్ భాష, మండల మైనారిటీ విభాగం అధ్యక్షుడు జబిఉల్లా, హబీబ్, మున్నా, షఫీ, ఖాజా పీర్ పాల్గొన్నారు.

# అనధికారిక దత్తత చట్ట ప్రకారం నేరం

## శిశు గృహ మేనేజర్ కుమారి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** పిల్లలు లేని దంపతులు చట్ట ప్రకారంగా దత్తత తీసుకోవచ్చని, అనధికారకంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరమని జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ, ప్రత్యేక దత్తత సంస్థ మేనేజర్ ఎం. కుమారి అన్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి ఆదేశాల మేరకు జిల్లా సమగ్ర బాలల పరిరక్షణ విభాగము, ప్రత్యేక దత్తత సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్జీవో కాలనీ పి. హెచ్.సి లో బాల సంజీవని 2.0 కార్యక్రమం నిర్వహించారు. చట్ట బద్ధమైన దత్తత పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దత్తత కార్యక్రమాన్ని, మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్నదని చెప్పారు. పిల్లలు లేనటువంటి వారికి పిల్లలను పొందటానికి దత్తత కార్యక్రమం అనేది ఒక వరం లాంటిదన్నారు. మాతృత్వం పొందాలనుకోవటం ప్రతి దంపతుల కోరిక, అలాంటి కోరికను దత్తత కార్యక్రమం ద్వారా బిడ్డలను పొందే వరాన్ని ప్రభుత్వం అందించటం చాలా సంతోషకరమన్నారు. ఈ దత్తతను కారా నియమ నిబంధనల ప్రకారముగా చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని, ఈ దత్తతను జిల్లా కలెక్టరు,అధ్యక్షులు వారి నుండి చట్టబద్ధమైన దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ డి.మాబుచాన్ మాట్లాడుతూ, పిల్లల పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదల జరుగుతుందని, ప్రభుత్వ సదుపాయాలు, సౌకర్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.యం. అండ్ హెచ్.ఓ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, హాస్పిటల్ సిబ్బంది , అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తల సిబ్బంది పాల్గొన్నారు